
https://vijayamdaily.com
# విజయం
అక్షర సమరానికి నాంది..
పేజీలు : 6
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
గురువారం/డిసెంబర్/22/2022
https://vijayamdaily.com

# ఇది ప్రజాబలం



- తెలంగాణకు తెలుగుదేశం అవసరం
- అధికారం కోసం కాదు.. ఆత్మాభిమానమే నా లక్ష్యం
- స్పష్టం చేసిన మాజీ సీఎం చంద్రబాబు
- తెలంగాణ ప్రజలను ఓటు అడిగే హక్కు టీడీపీకే ఉంది
- ఆంధ్రాలో కన్నా తనకు తెలంగాణాలోనే నాకు ఆదరణ ఎక్కువ ఉంది
- తెలంగాణ రాష్ట్ర అభివద్ధి టీడీపీ ఘనతే
- ప్రాజెక్టులకు రూపకల్పన చేసింది తెలుగుదేశం పార్టీ
- మహిళలకు 50శాతం రిజర్వేషన్ కల్పించింది టీడీపీ
- ఐటీ తెచ్చింది నేనే బిల్ గెట్స్ ను మెప్పించింది నేనే
- శంషాబాద్ గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ ఘనత నాదే
- రింగ్ రోడ్, హైప్రాజక్టులకు ఆద్యుడను నేనే
- ఖమ్మంలో మెడికల్ కాలేజీ ఇచ్చింది నేనే
- ఖమ్మం శంఖారావం సభలో చంద్రబాబు సుదీర్ఘ ప్రసంగం
- దద్దరిల్లిన పటేల్ స్టేడియం

2లో..

ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్









## ఖమ్మం వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవే
# అలైన్మెంట్ మార్చాలి



-కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తో నామ భేటీ
-అలైన్మెంట్ మార్పు ప్రజల ఆకాంక్ష : నామ
-ఖమ్మం నూతన కలెక్టరేట్ కు 5 కి. మీ. దూరంలో గ్రీన్ ఫీల్డ్ రహదారి నిర్మించాలి
-లింగాల, వేంసూర్ వద్ద ఎంట్రీ, ఎగ్జిట్స్ ఏర్పాటు చేయాలి రోడ్ల విస్తరించి, కాల్వలు నిర్మించాలి
-అవసరమైన నిధులు విడుదల చేయాలి.

2లో..

ఖమ్మంప్రతినిధి,డిసెంబర్ 21(విజయంన్యూస్)

## బిడ్డ కడుపులో పడ్డప్పుడు
# న్యూట్రీషన్ కిట్..

-డెలివరీ అయిన తర్వాత కేసీఆర్ కిట్..
-భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో లాంఛనంగా ప్రారంభించిన మంత్రి పువ్వాడ

3లో..



# ఇది ప్రజాబలం

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

మనకు ఒక ఎమ్మెల్యే లేడు, ఒక ఎమ్మెల్సీ లేడు, ఒక ఎంపీ లేడు, అయినప్పటికి ఉప్పెనలా జనం కదలిరావడం చూస్తుంటే నాకే అశ్చర్యం కల్గిందని, తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ లేదని, ఏదని ప్రశ్నించిన వారికి ఖమ్మం బహిరంగ సభకు తరలివచ్చిన లక్షలాధి మంది జనమే సమాధానమిచ్చిందని, ఇది పైసలతో వచ్చిన జనం కాదని, ఇది ప్రజా బలమని మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు స్పష్టం చేశారు. 8 ఏళ్ల తరువాతఖమ్మం జిల్లాకు వచ్చిన తనకు అపూర్వ స్వాగతం పలకడం నేను మర్చిపోలేని అనుభూతినిచ్చారని అన్నారు. ఈ జనం చూసిన తరువాత నాకు దైర్యం వచ్చిందని నమ్మకం కల్గిందన్నారు. తెలుగుదేశం పార్టీ పేద ప్రజల కష్టాల నుంచి పుట్టిందని, నేతలు పోతుంటే పుట్టగొడుగుల్లా పుట్టుకోస్తూనే ఉంటారని అన్నారు. బుధవారం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఖమ్మం జిల్లాలో పర్యటించారు. ఆయన ఎనిమిదిన్నర సంవత్సరాల తరువాత పార్టీ కోసం తొలిసారిగా ఖమ్మం జిల్లాకు రాగా ఆయన కు ఊహించని విధంగా కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు అపూర్వ స్వాగతం పలికారు. ఖమ్మం జిల్లా సరిహద్దు ప్రాంతమైన కూసుమంచి మండలంలోని నాయకన్గ్ గూడెం గ్రామం వద్ద వేలాధి మంది పార్టీ శ్రేణులు, నాయకులు చంద్రబాబుకు ఘన స్వాగతం పలికారు. మహిళలు తిలకం దిద్ది హారతులిచ్చి స్వాగతం పలికారు. అనంతరం కేశ్వాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ కాంస్య విగ్రహాన్ని చంద్రబాబు నాయుడు అవిష్కరించారు. అనంతరం అక్కడ నుంచి వరంగల్ క్రాస్ రోడ్డుకు రాగా అక్కడ నేతలు గజమాలతో సత్కరించారు. అక్కడ నుంచి మోటర్ సైకిల్ ర్యాలీగా ఖమ్మం నగరం చేరుకున్న చంద్రబాబుకు అపూర్వ స్వాగతం లభించింది. మయూరిసెంటర్, వైరా రోడ్డు బ్లాక్ అయ్యింది.. సుమారు గంట పాటు ట్రాఫిక్ జామ్ అయ్యింది. అనంతరం సర్థార్ పటేల్ స్టేడియంకు చేరిన చంద్రబాబుకు జిల్లా పార్టీ అధ్యక్షుడు కూరపాటి వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు పార్టీ శ్రేణులకు అభిమానం చేశారు. అనంతరం గంట పాటు సుదీర్ఘంగా ప్రసంగించారు. చంద్రబాబు ఏం మాట్లాడారో ఆయన మాటల్లోనే నా రాజకీయ జీవితంలో ఇలాంటి ఉత్సహాన్ని నేనుప్పుడు చూడలేదు. నాయకన్ గూడెం చేరిన దగ్గర నుంచి ఖమ్మంలోని సభా స్థలి వరకు యువత, పెద్దలు, చిన్నారులు నా కోసం ఎగబడుతుంటే నేను ఆశ్చర్యపోయాను. మీ ఉత్సాహం చూస్తుంటే మళ్లి యువకుడ్ని అయిపోయాను. యువత విరోచతనం నాకు బాగా నచ్చింది.. నేను తెలంగాణకు ఇచ్చిన ఐటీ రంగాన్ని ఆయుదంగా చేసుకున్న యువత ఎంతో మంది ఉద్యోగాలు సాధించారు. మళ్లి ఉద్యోగావకాశాలు కావాలంటే చంద్రబాబుతోనే సాధ్యమని నమ్మిన యువత నాకు అడుగడుగున స్వాగతం పలికారు. వారందరికి రుణపడి ఉంటాను. వారందరికి టీడీపీ రుణం తీర్చుకుంటుంది. నేను మర్చిపోలేని రోజు. నేను ఎప్పుడు అధికారం కోసం పనిచేయలేదు. నేను అసలు అధికారం కోరుకోలేదు. మీ అభిమానం కోరుకున్నా. ఆత్మాభిమానం కోరుకున్నా. పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుకున్నా. ఆ విధంగానే పనిచేశా. విజన్ 2020 అని టార్గెట్ పెట్టి కాళ్లకు గజ్జలు కట్టుకుని పనిచేశా. అప్పటి నా విజన్ నేటి తెలంగాణ అభివద్దికి నాంధి అని అన్నారు. ఏ రాష్ట్రంలో ఉన్న అదోక్కటే మిగిలేది.

**తెలుగుజాతి ఆత్మగౌరవం ఎన్టీఆర్**

తెలుగువారి గుండెచప్పుడు నందమూరి తారకరామరావు అని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నాడు. తెలుగు వారి గుండెల్లో నిలిచిన నాయకుడు, తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని నిలిపిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎన్టీఆర్ ఒక వ్యక్తి కాదని, ఒక శక్తి అని కొనియాడారు. తెలుగు ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు తెలుగు ప్రజల సంక్షేమం కోసం, తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం 1982లో హైదరాబాద్ లోనే తెలుగుదేశం పార్టీ పెట్టిన నందమూరి తారకరామారావు ఎన్నో పెనుమార్పులు తీసుకొచ్చారని కొనియాడారు. అత్యంత కరువు పీడిత సమయంలోనే రేషన్ బియ్యంను నిల్వ చేసుకుని కేజీ బియ్యం రూ.2లకే అందించిన ఘనత ఎన్టీఆర్ ది అని అన్నారు. నాడు పటేల్, పట్వారీలు ప్రజాస్వామ్యాన్ని గుప్పెట్లో పెట్టుకుని ప్రజలను నానా ఇబ్బందులు పెడుతున్నారనే ఆలోచనతో ఏకపెన్ పవర్ తో ఆ వ్యవస్థనే రద్దు చేసి తెలుగు ప్రజలకు స్వాతంత్ర్యాన్ని తీసుకొచ్చిన నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. మండలి వ్యవస్థను, సింగిల్ ఇండో వ్యవస్థకు ప్రాణం పోసిన తెలుగు ప్రజల ఆశాజ్యోతి ఎన్టీఆర్ అని అన్నారు. తెలుగు రాష్ట్ర ప్రజల ఖ్యాతిని ఖండంతరాలు దాటించిన మహానీయుడు ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. పేద ప్రజల్లో ఆత్మవిశ్వాసం కల్పించారని, సంక్షేమం, అభివద్దిని పరుగులు పెట్టించారని అన్నారు. నేను కూడా ఆయన బాటలోనే పయనించానని, ఏ నాడు ఓట్ల కోసమో, సీట్ల కోసమో, కమీషన్ల కోసమే పరిపాలన చేయలేదని అన్నారు. చాలా ముందుచూపుతో పథకాలను అమలు చేశామన్నారు. మహిళలకు రిజర్వేషన్ పెంచి డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేశామని అన్నారు. అప్పటి వరకు ఇంటికే పరిమితమైన మహిళలకు వెలుగునిచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీదేన్నారు. వ్యవసాయాన్ని కాపాడేందుకు జన్మభూమి అంటూ చెరువులను బాగుచేస్తూ పనిచేశామని అన్నారు.

**హైదరాబాద్ కు ఐకాన్ ఐటీ రంగం**

భారతదేశంలోనే హైదరాబాద్ ఐటీ రంగంలో మేటి గా నిలిచిందని, హైదరాబాద్ కు ఐకాన్ ఐటీ రంగమని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. హైదరాబాద్ లో ఐటీ రంగాన్ని తీసుకొచ్చేందుకు ఎంతో కష్టపడ్డానని అన్నారు. ఐటీ రంగాన్ని అభివద్ది చేసేందుకు హైటెక్ సిటిని నిర్మాణం చేయడం జరిగిందన్నారు. ఐటీ రంగం వల్లనే నేడు యువకులందరు ఎంతో మంది ఉద్యోగాలు పొందారని, ఇతర దేశాల్లో ఉద్యోగాలు చేసుకుంటూ అద్భుతంగా సంపాధిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం ఐటీరంగం చదువులంటే హైదరాబాద్ అనే విధంగా తయారు చేశామని, మంచి బిజినస్ స్పాట్ గా హైదరాబాద్ నిలిచిందన్నారు. హైదరాబాద్ అభివృద్ధికి కారణం తెలుగుదేశం పార్టీ పరిపాలనేనని, ఆనాడు నేను చేసిన సంస్కరణలేనని అన్నారు. హైదరాబాద్ హైటెక్ సిటి కోసం కాలుకు బలపం కట్టుకుని తిరిగానని, ఆ ఐటీ రంగంతో నేడు హైదరాబాద్ అభివృద్ధిలో దూసుకపోతుందన్నారు. అంతే కాకుండా శంషాబాద్ గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టను నిర్మాణం చేసింది నేనేనని అన్నారు. హైదరాబాద్ చుట్టు రింగ్ రోడ్డు తన పక్కా ప్లాన్ ముందుచూపుతనమని అన్నారు. అలాగే దేశంలో హైవే రోడ్లపై చర్చ జరుగుతుండగానే ఆంధ్రప్రాంతంలో హైవై ప్రాజెక్టును నిర్మాణం చేయించి తెలుగు ప్రజల గొప్పతనమేందో దేశానికి తెలిసే విధంగ చేశామన్నారు.

**భద్రాచలం ఏమైయ్యేది..?**

చంద్రబాబు ముందుచూపుతో ఆలోచించి తెలుగు రాష్ట్రాన్న అభివృద్ది చేశానని, 25ఏళ్ల క్రితమే భద్రాచలంలో గోదావరి పై కరకట్ట నిర్మాణం చేశానని గుర్తు చేశారు. ఆనాడు ముందుచూపుతో కరకట్ట కట్టడం వల్ల మొన్న వచ్చిన వరదల్లో భద్రాచలం సేఫ్ గా ఉండిపోయిందన్నారు. నేను ముందుచూపుతో ఆలోచించకపోతే భద్రాచలం ఏమైయ్యేదో..? ఒక్కసారి ఆలోచించాలని కోరారు. అక్కడ ప్రజలు కూడా జననిరాజనాలను అందించారని తెలిపారు. అలాగై హైదరాబాద్ ఐటీ రంగం, శంషాబాద్ ఎయిర్ పోర్ట్, హైటెక్ సిటి, రింగ్ రోడ్డు నిర్మాణం చేయడం జరిగిందన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో ప్రాజెక్టులను నిర్మాణం చేసింది తెలుగుదేశం పార్టీ అని అన్నారు.

**ఇది ప్రజాబలం**

తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ లేదన్నవారికి ఖమ్మంలో జరిగిన సభ కచ్చితంగా సమాధానం చెబుతుందని చంద్రబాబు నాయుడు సమాధానం చెప్పారు. చాతగాని వ్యక్తులు టీడీపీ పై విమ్మర్శలు చేస్తూనే ఉంటారని, కానీ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తెలుగుదేశం పార్టీని వదిలి వెళ్లలేరని అన్నారు. 9 ఏళ్ల పాటు సీఎంగా, 10 సంవత్సరాలు ప్రతిపక్ష నాయకుడిగా రికార్డ్ ఉందని, ఆ రికార్డును ఎవరు బద్దలు చేయలేరని అన్నారు. ఏపీలో లో గాడితప్పిన పాలనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అక్కడ గాడిలో పెట్టె బాధ్యత తమదేనన్నారు. విజన్ 20:20 %ొా%దేశం లో తెలుగు రాష్ట్రాలు నెంబర్ వన్ గా ఉండాలనే కోరుకున్నానని అన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం పనిచేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ%ొా%.నీటి ప్రాజెక్ట్ లు జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్ట్ లు కట్టాం%ొా%.రోడ్లు వేసామని అన్నారు. విభజన హామీలు అమలు చేయాల్సిన అవసరం ఎంతైన ఉందని, ఖాజీ పేట కోచ్ ఫ్యాక్టరీ, స్పాంజి ఐరన్ కర్మాగారం,బయ్యారం స్టీల్ ప్లాంట్ అనేక సమస్యలు పెండింగ్ లో ఉన్న విషయాన్నీ ప్రస్తావించారు.

**ఖమ్మం జిల్లా అభివృద్ధి కారణం టీడీపీ పార్టీనే**

ఖమ్మంజిల్లాఅభివృద్ధికి కారణం టీడీపీనేని అని చంద్రబాబు అన్నారు. ఖమ్మం మెడికల్ కాలేజీ తామే ఇచ్చాం అన్నారు. తెలంగాణ ప్రజలను ఓట్లు అడిగే హక్కు తెలుగుదేశం పార్టీకే మాత్రమే ఉందన్నారు. కార్యకర్తలు యాక్టివ్ కావాలని పిలుపు నిచ్చారు. ఎమ్మెల్యే లేడు ఎమ్మెల్సీ లేడు .అయినా ఇంతమంది సభకు రావడం చిన్న విషం కాదన్నారు. తెలంగాణాలో తెలుగుదేశంకు పునర్వైభవం తీసుకోని రావాలని అన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలేదు. కనీస మద్దతు ధర రావాలని, సమర్ధవంతంగా ప్రభుత్వ నిర్ణయాలు ఉండాలని ఆవిధంగా లేకపోవడం బాధగా ఉందని అన్నారు. తెలుగుదేశం పార్టీ కచ్చితంగా వాటిని సక్సెస్ చేస్తామని అన్నారు. తెలుగుదేశం పార్టీ చేసిన అభివద్దిని చూసి ఓట్లేయాలని, ఆలోచించాలని, ఆశీర్వదించాలని కోరారు. చేసే పనులు శాశ్వతమని అన్నారు. ఖమ్మం బహిరంగ సభ నాకు తిరుగులేని శక్తినిచ్చిందన్నారు. అందరికి రుణపడి ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జ్ఞానేశ్వర్ రావు, జిల్లా పార్టీ అధ్యక్షుడు కూరపాటి వెంకటశ్వర్లు, మాజీ మంత్రి రావుల చంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లూరి జీవన్ కుమార్, రాష్ట్ర నాయకులు నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవే

# అలైన్మెంట్ మార్చాలి

**ఖమ్మంప్రతినిధి,డిసెంబర్ 21(విజయంన్యూస్) :**

ఖమ్మం జిల్లాలో నిర్మితమవుతున్న జాతీయ గ్రీన్ ఫీల్డ్ రహదారి నిర్మాణం గురించి బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర జాతీయ రహదారులు, హైవేస్ అభివృద్ధి శాఖా మంత్రి నితిన్ జయరామ్ గడ్కరీతో అర్ధగంటకు పైగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా గ్రీన్ఫీల్డ్ రహదారికి సంబంధించి వలు అంశాల పై కూలంకషంగా సుదీర్ఘంగా చర్చించి, నితిన్ గడ్కరీకి వివరించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజల ఆకాంక్షలు, సూచనలను పరిగణలోకి తీసుకుని, ఖమ్మం సమీకృత కలెక్టేట్ సముదాయం వద్ద నిర్మితమవుతున్న గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి అలైన్మెంట్ ను మార్చాలని, ఈ రహదారిని ఖమ్మం నగరానికి 5 కిలో మీటర్లు దూరంలో నిర్మించాలని ఎంపీ నామ నితిన్ గడ్కరీని ఈ సందర్భంగా కోరారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధి ఖమ్మం అర్బన్ మండలం మల్లెమడుగు, బల్లేపల్లి, ఖమ్మం రూరల్ మండలం తీర్థాల, కామంచికల్లు, దారేడు, రేగుల చలక,రఘునాథపాలెం,వి.వెంకటాయపాలెం మీదుగా నిర్మిస్తున్న ఈ జాతీయ రహదారి ఖమ్మం సమీకృత కలెక్టరేట్ దగ్గరగా వెళతుందని, దీనిని 5 కిలో మీటర్ల దూరంలో నిర్మించడం వల్ల ఈర్లపూడి, మంగళగూడెం, కోటపాడు, తీర్థాల వంటి చుట్టుపక్కల గ్రామాలతో పాటు ఖమ్మం నగరం ఎంతో అభివృద్ధిని సాధిస్తాయని నామ కేంద్ర మంత్రికి వివరించారు.గ్రీన్ ఫీల్డ్ రహదారి అలైన్మెంట్ను మార్పు చేసి, సమీకృత కలెక్టరేట్ నుంచి 5 కిలో మీటర్ల దూరం నుంచి నిర్మించడం వల్ల ఈనాడు కార్యాలయం -- రఘునాథపాలెం రోడ్డును కూడా జాతీయ రహదారిగా మార్చడానికి అవకాశం ఉంటుందన్నారు. అంతేకాకుండా కోదాడ - - కొరవి రహదారిని కూడా జాతీయ రహదారిగా మార్పు చేయడానికి సులభతరం అవుతుందని నామ వివరించారు. అంతేకాకుండా భూసేకరణ వ్యయం కూడా బాగా తగ్గుతుందని నామ పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వ అభిప్రాయంతో పాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకుని, గ్రీన్ ఫీల్డ్ రహదారి అలైన్మెంట్ మార్చాలని కోరుతున్నామని నామ కేంద్ర మంత్రికి వివరించారు. దీనిని స్పెషల్ కేసుగా పరిగణించి, గ్రీన్ ఫీల్డ్ రహదారి అలైన్మెంట్ మార్పు చేసేందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని నామ నితిన్ గడ్కరీని కోరారు.

**రెండు చోట్ల ఎంట్రీ , ఎగ్జిట్స్ ఏర్పాటు చేయాలి.**

ఖమ్మం - అశ్వారావుపేట జాతీయ గ్రీన్ ఫీల్డ్ (ఎన్ హెచ్ 365బిబి) రహదారి అంతర్భాగంగా ఖమ్మం - దేవరపల్లి (ఎన్హెచ్365బిజి) రహదారిని 125 కిలో మీటర్ల మేర జాతీయ గ్రీన్ ఫీల్డ్ రహదారిగా నిర్మిస్తున్నారని తెలిపారు. ఇది హైదరాబాద్ - విజయవాడ (ఎన్హెచ్ 65 ), జగిత్యాల - కరీంనగర్ - వరంగల్ - ఖమ్మం (ఎన్హెచ్ 563 ) జాతీయ రహదారులను కలుపుతుందని తెలిపారు. అంతేకాకుండా కాకినాడ పోర్టు, చత్తీస్గఢ్, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్ పారిశ్రామిక కారిడార్లకు కూడా ప్రధాన అనుసంధాన రహదారిగా కూడా ఉంటుందని నామ చెప్పారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దుల్లో ఉన్న సత్తుపల్లి పట్టణం బొగ్గు, ఇతర పరిశ్రమలతో వేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. వేంసూరు, సత్తుపల్లి పట్టణాలు, మండలాలు, చుట్టు పక్కల గ్రామాల ప్రజలు వైద్యం, ఇతర అవసరాల కోసం విజయవాడ - రాజమండ్రి, హైదరాబాద్ నగరాలకు వెళ్లే క్రమంలో గ్రీన్ ఫీల్డ్ రహదారిని చేరుకోవడానికి 30 నుంచి 40 కిలో మీటర్ల దూరం అవుతుందన్నారు. ఇది ప్రజలకు భారం కావడంతో పాటు పర్యవరణ సమస్యలు కూడా ఏర్పడతాయని, అనవసరమైన ఇందన వృధా కూడా అవుతున్నందున కల్లూరు మండలంలోని లింగాల గ్రామం వద్ద, వేంసూరు మండలంలో రెండు ఎంట్రీ, ఎగ్జిట్ ప్రొవిజన్ ను ఏర్పాటు చేసేలా సంబంధిత అధికారులను ఆదేశించాలని నామ కోరారు. ప్రజా ప్రతినిధులు, రైతులు, ప్రజలు, భూనిర్వాసితుల అభ్యర్ధన మేరకు ఎంట్రీ, ఎగ్జిట్స్ ఏర్పాటుకు సత్వర చర్యలు. తీసుకోవాలని కోరుతున్నామని నామ కేంద్ర మంత్రికి వివరించారు.

**రోడ్ల విస్తరణకు నిధులు మంజూరు చేయాలి**

ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో నూతనంగా నిర్మితమవుతున్న ఖమ్మం - అశ్వరావుపేట (ఎన్ హెచ్ 365 బిబి ) గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి 60 కిలో మీటర్ల మేర తల్లాడ, కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి మీదుగా నిర్మితమవుతున్నదని తెలిపారు. ఇది హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్, తదితర జిల్లాలను కలపడంతో పాటు ఆంధ్రప్రదేశ్లోని నార్తన్ కోస్టల్ డిస్ట్రిక్ట్ లను కూడా కలుపుతుందన్నారు. అంతేకాకుండా వైజాగ్, కాకినాడలను అనుసంధానిస్తుందన్నారు. గ్రానైట్, బొగ్గు, మిషనరీ వాహనాల రాకపోకల వల్ల పెద్ద ఎత్తున ట్రాఫిక్ ఉంటుందని అన్నారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని పినపాక, తల్లాడ, కల్లూరు, పెనుబల్లి. లంకపల్లి,సత్తుపల్లి మార్గంలో అలైన్మెంట్లో ఎటువంటి మెరుగుదల పనులు చేయకపోవడం వల్ల గ్రీన్ ఫీల్డ్ రహదారిలో కూడా అదే ట్రాఫిక్ సమస్య అధికంగానే ఉంటుందన్నారు. సింగరేణి ఉపరితల బొగ్గు గనులు, వ్యవసాయం, వేగవంతమైన పట్టణీకరణ వల్ల అభివృద్ధి శరవేగంగా జరుగుతుందన్నారు. భూసేకరణ తదితర సమస్యలు వల్ల 4 నుంచి 6 ఏళ్ల సమయం పడుతుందన్నారు. అందు వల్ల పట్టణాల పరిధిలో రోడ్లను విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. కల్లూరు పట్టణంలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేదని, అంతేకాకుండా నాలుగు లైన్ల రహదారిగా ఉందన్నారు. అందు వల్ల స్ట్రెచ్ విస్తరణ, కాలువల నిర్మాణాన్ని మెరుగుపర్చాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం మొత్తం అన్ని చోట్లా కలిపి సుమారు రూ.266 కోట్లు దాకా అవసరం ఉంటుందని నామ కేంద్ర మంత్రికి వివరించారు. అలాగే పినపాక, తల్లాడ పట్టణాల్లో వాణిజ్యపరంగానే కాకుండా మామిడి ఇతర వాణిజ్య పంటల ఆధారిత పరిశ్రమలు అధికంగా ఉ న్నందున ఆ పట్టణాల్లో కూడా రోడ్లను విస్తరించాల్సిన అవసరం ఉందని, ఇందుకోసం రూ. 40 కోట్లు అవసరం ఉంటుందని అన్నారు. పెనుబల్లి నుంచి లంకపల్లి లో బొగ్గు, మామిడి, ఇతర వాణిజ్య ఆధారిత పరిశ్రమలు అధికంగా ఉన్నందున అక్కడ కూడా రోడ్లను విస్తరించాలన్నారు. దృష్టికి తీసుకొచ్చిన అన్ని రకాల నమస్యలను సత్వరమే పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి,నమస్యలను పరిష్కరించాలని నామ కేంద్రమంత్రిని కోరారు.

# తెలంగాణను అభివృద్ధి చేసింది టీడీపీ నే

## – కేశ్వాపురంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని అవిష్కరించిన చంద్రబాబు
## – రూ.16లక్షలతో కాంస్యవిగ్రహం ఏర్పాటు చేసిన అందర్ని అభినందిచిన మాజీ సీఎం
## – జీళ్ళచెరువులో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళ్లు – రమేష్ ను అభినందించిన చంద్రబాబు

**కూసుమంచి-విజయంన్యూస్)**

తెలంగాణను అభివృద్ధి చేసింది టీడీపీ పార్టీ మాత్రమేని, ఆనాడు చేసిన పనులకు కొనసాగింపే ఆ తరువాత ప్రభుత్వాలు చేస్తున్నాయని మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఖమ్మం జిల్లా పర్యటనకు వచ్చిన చంద్రబాబుకు ఖమ్మం జిల్లాలో ఘనస్వాగతం లభించింది. ఈ సందర్భంగా కూసుమంచి మండలం కేశవాపురంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ కాంస్య విగ్రహాన్ని చంద్రబాబు ఆవిష్కరించారు. రూ.16లక్షల ఖర్చు చేసి విగ్రహాన్ని ఏర్పాటు చేసిన మందపల్లి కోటేశ్వరరావు, మందపల్లి రవికుమార్, నల్లమల రంజిత్, గోపి, వెంకటరమణ తదితరలను సీఎం చంద్రబాబు అభినందించారు. ఇలాంటి అభిమానులే తెలుగుదేశం పార్టీకి గుండెకాయలని అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణను అభివృద్ధి చేసింది తెలుగుదేశం పార్టీ అని గుర్తు చేశారు. "ఖమ్మం జిల్లాను తీర్చిదిద్దాం. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్‌లో ఐటీ స్థాపించాం. అప్పట్లో సెల్‌ఫోన్ బువ్వ పెడుతుందా అని ఎగతాళి చేశారు. ఇప్పుడు సెల్‌ఫోన్ లేకుండా భార్యాభర్తలు కూడా ఉండలేరు. ఎన్టీఆర్ తెలుగుజాతి గౌరవాన్ని నిలబెట్టారు. తెలుగు ప్రజలకు ఆయన ఒక ధైర్యం. ఆయన విగ్రహం ముందు తీసుకున్న ఏ సంకల్పం అయినా నెరవేరుతుంది. త్వరలో దివంగత నేత 100వ పుట్టినరోజు ఘనంగా జరపనున్నాం. తెదేపా స్థాపించి 40ఏళ్లు కావస్తోంది. తెలుగు వాళ్లు ఎక్కడ ఉన్నా వారి అభివృద్ధి కోసం పనిచేసే పార్టీ తెదేపా. అది తెలంగాణ అయినా, ఆంధ్రప్రదేశ్ అయినా. మీ అభిమానాన్ని గుర్తుంచుకుంటా" అని చంద్రబాబు తెలిపారు. జిల్లా నలుమూలల నుంచి తెదేపా శ్రేణులు భారీగా తరలివచ్చి చంద్రబాబుకు స్వాగతం పలికారు.

**జీళ్ళచెరువులో ఎన్టీఆర్ కు నివాళ్లు అర్పించిన చంద్రబాబు**

కూసుమంచి మండలంలోని జీళ్ళచెరువు గ్రామంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి ఏపీ మాజీ సీఎం చంద్రబాబు నాయుడు నివాళ్లు అర్పించారు. కేశ్వాపురంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని అవిష్కరించిన అనంతరం ఖమ్మం వెళ్తుండగా జీళ్ళచెరువు గ్రామంలో పార్టీ నాయకులు అడ్డుపడి విగ్రహానికి నివాళ్లు అర్పించాలని కోరారు. దీంతో చంద్రబాబు కారుదిగి విగ్రహం వద్దకు వెళ్లి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అక్కడే ఉన్న పెంద్ర రమేష్ తో మాట్లాడారు. ఆయన్ని చూసి అభినందించారు. ఇంత చిన్న వయస్సులో నీ ఆశయం, పట్టుదల నన్ను సంతోష పేట్టిందని, గుడ్ అంటూ కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు కూరపాటి వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షుడు జర్పుల శ్రీనివాస్ నాయక్ తదితరులు హాజరైయ్యారు.



# వైబోపేతంగా వైకుంఠఏకాదశి ఉత్సవాలు

## -పరమానందభరితంగా ఉత్సవాలు నిర్వహించాలి.. – భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి.
## – అధికారులు, సిబ్బంది కష్టపడి ఉత్సవాలు విజయవంతం చేయాలి.– జనవరి 1న తెప్పోత్సవం, 2న ఉత్తర ద్వార దర్శనం..
## – రాష్ట్రపతి పర్యటనకు అన్ని ఏర్పాట్లు... స్వయంగా పర్యవేక్షించాలని కలెక్టర్, ఎస్పీ కి ఆదేశం.
## – కొత్తగూడెం కలెక్టరేట్ హాల్ నందు జిల్లా ఉన్నతాధికారులతో సమీక్షించిన మంత్రి పువ్వాడ.

**(భద్రాద్రికొత్తగూడెం, ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు వైభవంగా, పరమానందభరితంగా నిర్వహించాలని అందుకు తగ్గ ఎర్పాట్లు చేయలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అధికారులకు సూచించారు. ముక్కోటి ఏర్పాట్లు, 28వ తేదిన రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ్ పర్యటనపై కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ అనుదీప్ అధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి పువ్వాడ మాట్లాడారు. అలయంకు వచ్చిన భక్తులకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని, ప్రత్యేక కూలైన్లు, భక్తులు సేదతీరేందుకు షామియానాలు కూడా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా జనవరి 1వ తేదిన సాయంత్రం తెప్పోత్సవం, 2వ తేదీ ఉత్తర ద్వారా దర్శనం రోజు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని అందుకు తగ్గ ఏర్పాట్లు పటిష్ట పరచాలన్నరు. ఆలయం చుట్టూ వాహనాల పార్కింగ్‌ను అనుమతించకూడదని, అందుకు ప్రత్యేకంగా పార్కింగ్ ఎర్పాటు చేసి సూచిక బోర్డులు ఎర్పాటు చేయాలన్నారు. వీధులలో భక్తులు నడిచి వెళ్ళి స్వామివారిని సులువుగా దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు ఉండాలన్నారు. ప్రతియేటా ముక్కోటి ఏకాదశికి సుమారు లక్షమందికి పైగా భక్తులు ఈ ఆలయాన్ని దర్శిస్తుంటారని, ఆ సందర్భంగా వారికి ఎలాంటి ఇబ్బందులు కలగుకుండా ఉండేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని మంత్రి పువ్వాడ పేర్కొన్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించాలని, ఆగమ పండితులు సూచించిన మేరకు ఖచ్చితమైన వేళలు పాటించాలని కోరారు. ఆలయాలను పుష్పాలు, విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించాలన్నారు.





భక్తుల రద్దీకి అనుగుణంగా క్యూలైన్లు ఇతర ఇంజినీరింగ్ ఏర్పాట్లు, మెరుగైన పారిశుధ్య చర్యలు చేపట్టాలని కోరారు. లడ్డు ప్రసాదాలు, తాగునీటి వసతి కల్పించాలని సూచించారు. భద్రతాపరంగా ఇబ్బందులు లేకుండా స్థానిక పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఆయా ఆలయాల్లో సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించాలని, భక్తులకు సౌకర్యవంతంగా ఉండేలా హెల్ప్ డెస్కులు, పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్థానిక అధికార యంత్రాంగంతో సమన్వయం చేసుకొని అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తులకు సేవలు అందించేందుకు సంభందిత సిబ్బందిని ఎర్పాటు చేయలని, భక్తుల కోసం వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. కరోనా మహమ్మారి కారణంగా గత ఏడాది పరిమిత సంఖ్యలో వీఐపీల మధ్య నిరాడంబరంగా నిర్వహించాల్సి వచ్చిందని, ఈ ఉత్సవాన్ని ఈ ఏడాది వేలాది భక్తుల నడుమ అంగరంగవైభవంగా నిర్వహించేందుకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలన్నారు. రాష్ట్రపతి పర్యటనకు భద్రత పెంచాలి..ముక్కోటి ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 28న భారత రాష్ట్రపతి ద్రౌపతి మూర్మ్ గారి భద్రాచలం పర్యటన నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ ను మంత్రి పువ్వాడ అదేశించారు. భద్రత, వసతి, వైద్యం ఇతర ఏర్పాట్ల కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, కలెక్టర్, ఎస్పీ స్వయంగా పర్యవేక్షణ చేయలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు, మహబూబాబాద్ ఎంపీ కవిత, భద్రాచలం ఎమ్మెల్యే పొడేం వీరయ్య, కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, జడ్పీచైర్మన్ కోరం కనకయ్య, దేవాలయ ఈవో, అధికారులు తదితరులు హజరైయ్యారు .

# ఖమ్మంలో 'విజయం' శంఖారావం

## - కదంతొక్కిన టీడీపీ శ్రేణులు - లక్షల్లో తరలివచ్చిన జనం

## - అడుగడుగున నిరాజనం..- గంటన్నరపాటు సభ ఆలస్యం





**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

తెలుగుదేశం పార్టీ లక్ష్యం నేరవేరింది.. పార్టీ శ్రేణులు కదం తొక్కారు.. కాలుకాలు కదిపారు. చేయ్యి..చేయ్యి కలిపారు. చంద్రబాబు అడుగులో అడుగేస్తే ఖమ్మం వైపు కదిలారు. సర్ధార్ పటేల్ స్టేడియం వైపు వచ్చారు.. దీంతో సర్ధార్ పటేల్ స్టేడియం నిండిపోయింది. ఇసుక వేస్తే రాలనంత జనం తరలివచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఎన్నికలకు సమర శంఖారావం పూరించేందుకు పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు రాక కోసం ఖమ్మం నగరంలోని సర్ధార్ పటేల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభ సూపర్ సక్సెస్ అయ్యింది. సమరశంఖారావం కాస్తా 'విజయం శంఖారావం'గా మారిపోయింది. తెలుగుదేశం పార్టీ నాయకులు లక్ష మంది వరకు జనం తరలివస్తారని చెబుతున్నప్పటికి అంతకంటే ఎక్కువ మంది, పార్టీ శ్రేణులు, అభిమానులు భారీగా తరలివచ్చారు. లక్షల్లో జనం తరలివచ్చినట్లు అంచనా వేస్తున్నారు.

**అడుగడుగున నిరాజనం...** బుధవారం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఖమ్మం జిల్లాలో పర్యటించారు. ఆయన ఎనిమిదిన్నర సంవత్సరాల తరువాత పార్టీ కోసం తొలిసారిగా ఖమ్మం జిల్లాకు రాగా ఆయన కు ఊహించని విధంగా కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు అపూర్వ స్వాగతం పలికారు. ఖమ్మం జిల్లా సరిహద్దు ప్రాంతమైన కూసుమంచి మండలంలోని నాయకన్గ్ గూడెం గ్రామం వద్ద వేలాధి మంది పార్టీ శ్రేణులు, నాయకులు చంద్రబాబుకు ఘన స్వాగతం పలికారు. మహిళలు తిలకం దిద్ది హారతులిచ్చి స్వాగతం పలికారు. అనంతరం కేశ్వాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ కాంస్య విగ్రహాన్ని చంద్రబాబు నాయుడు అవిష్కరించారు. అక్కడ ఓ పాపను చూసి ఇది కదా తెలుగుదేశం అంటే అని అన్నారు. ఆ పాప కంట్లో ఎంత కసి, ఎంత పట్టుదల ఉందో నాకు తెలుస్తుందన్నారు. పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం అక్కడ నుంచి జీళ్ళచెరువు గ్రామానికి చేరుకున్న చంద్రబాబును అక్కడ నాయకులు అడ్డుకున్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి వెళ్లాల్సిందేనంటు పట్టుబట్టారు. దీంతో చేసిది లేక చంద్రబాబు కారు దిగి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అందరికి అభివాదం చేశారు. అనంతరం తల్లంపాడు, పొన్నెకల్లు, మద్దుల పల్లి వద్ద పార్టీ శ్రేణులు అడుగడుగున నిరాజనం పలికారు. అలాగే వరంగల్ క్రాస్ రోడ్డుకు రాగా అక్కడ నేతలు గజమాలతో సత్కరించారు. పలువురు నాయకులు ఘనంగా సన్మానించారు. అక్కడ నుంచి మోటర్ సైకిల్ ర్యాలీగా ఖమ్మం నగరం చేరుకున్న చంద్రబాబుకు అపూర్వ స్వాగతం లభించింది. మయూరిసెంటర్, వైరా రోడ్డు బ్లాక్ అయ్యింది.. సుమారు గంట పాటు ట్రాఫిక్ జామ్ అయ్యింది. అనంతరం సర్ధార్ పటేల్ స్టేడియంకు చేరిన చంద్ర బాబుకు జిల్లా పార్టీ అధ్యక్షుడు కూరపాటి వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు.

# ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుకలు

## - క్రిస్టమస్ గిఫ్ట్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే భానోతు హరిప్రియ నాయక్



**కామేపల్లి డిసెంబర్ 21( విజయం న్యూస్)**

క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని ప్రభుత్వం అందించిన గిఫ్టులను ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్. బుధవారం ముచ్చర్ల లోని వెంకటలక్ష్మి ఫంక్షన్ హాల్ లో కామేపల్లి మండలంలోని నిరుపేద క్రైస్తవ సోదరులకు గిఫ్టులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలనలో కులమత బేధాలు లేకుండా అన్ని వర్గాల వారికి సముచిత స్థానం లభిస్తుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కోటా రవికుమార్. ఎంపీడీవో గుప్తా. మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు ఎస్ అబ్రహం. సెక్రటరీ పి సుధాకర్. రమేష్. సూతగాని రాము. సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# ఐలయ్య పార్థివదేహానికి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ నాయకులు



**అశ్వాపురం, డిసెంబర్ 21,(విజయం న్యూస్)**

మండల కేంద్రంలోని కాల్వ బజార్ కు చెందిన నీలారపు ఐలయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతు బుధవారం మృతి చెందాడు. మృతి చెందిన విషయం తెలుసుకొని బిఆర్ఎస్ పార్టీమండల నాయకులు ఐలయ్య మృతదేహానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సూది రెడ్డి సులక్షణ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్, వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, పినపాక నియోజకవర్గ నాయకులు, లంకెల రమేష్, మండల యూత్ అధ్యక్షులు గద్దల రామకృష్ణ, ముస్లిం మైనారిటీ మండల అధ్యక్షులు షేక్ నయీమ్, ప్రచార కార్యదర్శి,గడకారి రామకృష్ణ, ఇసంపల్లి పున్నారావు, మంద హుసేన్, రావులపల్లి రాము, కాల్వ సంసోన్, మేకల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్ర పర్యటనలో ట్రైన్ కలెక్టర్

**తల్లాడ డిసెంబర్ 22 విజయం న్యూస్:**



తల్లాడ మండల పరిధిలోని పలు గ్రామాలలో ట్రైనిక్ కలెక్టర్ రాధిక గుప్తా క్షేత్రస్థాయిలో పర్యటించారు. మండల పరిధిలోని నారాయణపురం బాలంపేట గ్రామాలలో పర్యటించి ప్రభుత్వం భూమి ఆక్రమణలు హద్దులు పరిశీలించారు. నీటిపారుదల కాలువలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గంట శ్రీలత, ఆర్ ఐ రాధిక పాల్గొన్నారు.

# బిడ్డ కడుపులో పడ్డప్పుడు న్యూట్రీషన్ కిట్..

**- డెలివరీ అయిన తర్వాత కేసీఆర్ కిట్..**
**- తెలంగాణ ప్రభుత్వ పథకాలు ఆదర్శవంతం**
**- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో లాంఛనంగా ప్రారంభించారు మంత్రి పువ్వాడ..**



**(భద్రాద్రికొత్తగూడెం, ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

బిడ్డ కడుపులో పడ్డప్పటి నుంచి న్యూట్రీషన్ కిట్ ను గర్భిణిలకు అందించడం జరుగుతుందని, డెలవరీ అయిన తరువాత కేసీఆర్ కిట్ ను తెలంగాణ ప్రభుత్వం అందిస్తుందని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు. మహిళలు, మాతా, శిశు సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఎంత చిత్తశుద్ధితో ఉంది నేడు కళ్ళారా చూస్తున్నామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాకంగా నేటి నుండి అమలు చేస్తున్న న్యూట్రిషన్ కిట్ ను కొత్తగూడెం జిల్లా రామవరం మాతా, శిశు కేంద్రంలో గర్భిణీలకు మంత్రి పువ్వాడ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..గర్భిణిగా ఉన్నపుడు న్యూట్రీషన్ కిట్, బాలింతగా ఉన్నపుడు కేసీఆర్ కిట్ ను పంపిణి చేయడం సీఎం కేసీఅర్ మరో అద్భుతమైన పథకానికి రూపకల్పన చేశారని అన్నారు. న్యూట్రిషన్ కిట్స్ గర్భిణులకు వరంగా మారనున్నాయని, రాష్ట్ర వ్యాప్తంగా 9 జిల్లాల్లో కిట్స్ పథకం ప్రారంభించడంతో మహిళలపై ప్రభుత్వంకు ఉన్న చిత్తశుద్ధి మరో మారు నిరూపితంమైందన్నరు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎనిమా లోపం ఉన్నట్లు చేపట్టిన పలు సర్వేల్లో వెల్లడైందని అందుకే కొత్తగూడెం జిల్లాలో తొలి విడతలో దాదాపు 16 వేల కిట్స్ ను పంపిణీ చేయడం జరుగుతుంది అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మాతా శిశు సంరక్షణకు పెద్ద పీట వేస్తు%శీ%దని అందుకే మరో విప్లవాత్మకమైన పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే ప్రారంభించిన కేసీఆర్ కిట్ సూపర్ హిట్ కాగా, ఇదే స్ఫూర్తితో కేసీఆర్ న్యూట్రీషన్ కిట్లకు రూపకల్పన చేయడం జరిగిందని గర్భిణీలు ఈ కిట్స్ ను పూర్తిస్థాయిలో స్వయంకే వాడుకోవాలని కుటుంబంలోని వారికి కాదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనతో పుట్టిన కేసీఆర్ న్యూట్రీషన్ కిట్ పథకాన్ని ఈరోజు ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఇదొక చారిత్రక ఘట్టంగా అభివర్ణించారు. ఎక్కువగా ఎనీమియా (రక్త హీనత) ప్రభావం తో ఉన్న గర్భిణుల సంఖ్య 9 జిల్లాల్లో ఉన్నట్లు గుర్తించడం జరిగిందని, ఇందులో భద్రాద్రి కొత్తగూడెం కూడా ఉందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం1.25 లక్షల మంది గర్భిణీలు ఉన్నట్లు సమాచారం ఉండగా దీని కోసం ప్రభుత్వం రూ. 50 కోట్లు ఖర్చు చేస్తున్నదన్నారు. ప్రోటీన్స్, మినరల్స్, విటమిన్స్, ఐరన్ లను పోషకాహారం ద్వారా అందించి రక్త హీనత తగ్గించడం, హీమోగ్లోబిన్ శాతం పెంచడం న్యూట్రీషన్ కిట్ల యొక్క ముఖ్య లక్ష్యం అన్నారు. 13-27 వారాల మధ్య జరిగే రెండో ఏఎన్‌సీ చెకప్ సమయంలో ఒకసారి, 28-34 వారాల మధ్య చేసే మూడో ఏఎన్‌సీ చెకప్ సమయంలో రెండో సారి ఈ కిట్లను ఇవ్వడం జరుగుతుందన్నారు. రక్త హీనత (ఎనీమియా) గర్భిణుల పాలిట శాపంగా మారుతుందని, గర్భిణులకు ప్రసవాలు సంక్లిష్టంగా మారుతున్నాయన్నారు. ఎనీమియా నివారించడం వల్ల మాతృ మరణాలను గణనీయంగా తగ్గించవచ్చని అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయన్నారు. మాతా శిశు సంరక్షణ కోసం ఇప్పటికే అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం మాతృ మరణాలు తగ్గించడంలో గొప్ప వృద్ధిని నమోదు చేసిందన్నారు.సీఎం కేసీఆర్ ప్రజలు అడగకుండానే అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, తల్లులు ఆరోగ్యవంతమైన ఆహారం తీసుకున్నారు కాబట్టి నాడు సాధారణ ప్రసవాలు జరిగాయని, తల్లులు క్షేమంగా ఉంటే సమాజం క్షేమంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, కలెక్టర్ అనుదీఫ్, గ్రంథాలయ చైర్మన్ దిండిగల రాజేందర్ హాజరైయ్యారు.

# సింగరేణి డే సందర్భంగా రక్తదానం చేద్దాం!

## ఆపదలో ఉన్నావారిని ఆదుకుందాం!!

## సింగరేణి బిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏరియా అధ్యక్షులు లక్ష్మీపతి గౌడ్

**మణుగూరు రూరల్ డిసెంబర్ 21 (విజయం న్యూస్).**



సింగరేణి డే సందర్భంగా ఈనెల 23వ తేదీ ఏరియా జి వెంకటేశ్వర్ రెడ్డి సహకారం సింగరేణి బిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భరోసా వెల్ఫేర్ సొసైటీ, సింగరేణి ముస్లిమ్స్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి సౌజన్యంతో సామాజిక కార్యకర్తల తోడ్పాటుతో భద్రాద్రి స్టేడియంలో నిర్వహించు మెగా వైద్య శిబిరంలో దాతలు పేర్లు నమోదు చేసుకోవాలని మణుగూరు సింగరేణి బిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏరియా అధ్యక్షుడు పీకే ఓసి ప్రాజెక్ట్ అధికారి లక్ష్మీపతి గౌడ్ సింగరేణి ఉద్యోగులను పొరుగు సేవల కార్మికులను ఇతరులను ఆయన కోరారు బుధవారం నాడు జరిగిన సింగరేణి బిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానంతో ఎంతమంది పునర్జన్మ పొందుతున్నారని ప్రత్యేకించి ఎంతోమంది చిన్నారులు తలసేమియా వ్యాధితో బాధపడుతున్నారని రక్తం ఎక్కించడం ద్వారా వీరిని కాపాడుకోవాల్సి వస్తుందని ఇతరత్రా రక్తం ఉన్న వారికి కూడా మనం ఇచ్చే రక్తం ఎంతగానో ఉపయోగపడుతుందని రక్తం ఇచ్చిన వారికి కూడా ఎంతో మంచి చేస్తుందని శాస్త్రీయంగా నిరూపించబడిందని ఆయన అన్నారు, శుక్రవారం ఉదయం పివి కాలనీ భద్రాద్రి స్టేడియంలో ఉదయం 9 గంటలకు ఏరియా జిఎం జి వెంకటేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా మెగా రక్తదాన శిబిరం లాంచనంగా ప్రారంభించడానికి ఏర్పాటు చేస్తున్నామని 60 ఏళ్ల వయసు దాటకుండా ఒక్క షుగర్ వ్యాధిగ్రస్తులు తప్ప మిగిలినవారు అందరూ రక్తం దానం చేయడానికి అర్హులని వైద్యుల సూచనలను ఆయన ఉటంకించారు ఈ కార్యక్రమంలో ఎండి మదార్ సాహెబ్, దావులూరి శ్రీనివాస్,షేక్ అబ్దుల్ రవూఫ్, ఎండి అమీనుద్దీన్, ఎండి షాబుద్దీన్, కే ప్రసాద్ ,సిహెచ్ అశోక్, యం వి శ్రీనివాస్, ఉపేందర్, బొమ్మనబోయిన శ్రీనివాస్, బి కనకయ్య, సిహెచ్ వెంకటేశ్వర్లు, సింగరేణి సేవా సమితి సభ్యులు నా సర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మరింత చేరువగా మంత్రి పువ్వాడ..

**-పువ్వాడ సోషల్ మీడియాలో మరో కలికితురాయి.**
**-క్యాంప్ కార్యాలయంలో వెబ్సైట్‌ను లాంఛనంగా ప్రారంభించిన మంత్రి అజయ్.**



**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

ఇప్పటికే సోషల్ మీడియాలో దూసుకెళ్తున్న మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఇక ప్రజలకు మరింత చేరువ అయ్యేందుకు సోషల్ మీడియా వారియ్యర్స్ అధ్వర్యంలో రూపొందించిన వెబ్ సైట్ ను ప్రారంభించారు. దీంతో సోషల్ మీడియా రంగంలో మరో కలికితురాయి ఆవిష్కృతం అయ్యింది. ఖమ్మం జిల్లాలో ముఖ్యంగా నగరంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలియచెప్పేందుకు పలు అభివృద్ధి పనులు పొందుపరచిన ఫోటోలు, వీడియోలతో నగర ప్రజలకు చేరువ అయ్యే విధంగా వెబ్సైట్ ను రూపొందించారు. ఈ వెబ్సైట్ ను మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తన క్యాంప్ కార్యాలయంలో లాంఛనంగా ప్రారంభించారు. WWW.PuvvadaAjayKumar.Com నందు మంత్రి పువ్వాడ బయోగ్రఫీ తో పాటు దాదాపు 2వేల కోట్లతో ఖమ్మం అభివృద్ధి కార్యక్రమాల వివరాలను దానిలో పొందుపర్చారు. మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కి సంబంధించిన పూర్తి పర్యటన వివరాలను, ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి పనులు దానిలో పొందుపరిచారు.

# బొగ్గు ఉత్పత్తి, సరఫలో చరిత్ర సృష్టించిన సింగరేణి..

**కార్మికులు, సిబ్బంది, అధికారులను అభినందించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**





**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

తెలంగాణలో ప్రసిద్ది అయిన బొగ్గు ఉత్పత్తిలో రాష్ట్రం చరిత్ర సృష్టించించడం పట్ల రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. నిన్న ఒక్క రోజే 2.24 లక్షల టన్నుల ఉత్పత్తి, 2.35 లక్షల టన్నుల బొగ్గు ను సరఫరా చేయడం సింగరేణి చరిత్రలో అద్భుత గట్టం అని కొనియాడారు. ఐక్యతతో సాధించిన సింగరేణి కార్మికులకు, సిబ్బంది, అధికారులను మంత్రి పువ్వాడ అభినందనలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడితే చీకట్లు అలుకోడం ఖాయం అన్న వారికి దీటుగా సమాధానం చెప్పరు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఅర్. రాష్ట్రం ఏర్పడిన అనతికాలంలోనే విద్యుత్ సమస్యను పూర్తిస్తాయిలో తొలగించి గృహాలకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ ఇస్తు, రైతులకు 24గంటకు ఉచిత విద్యుత్ ను ఇచే స్థాయికి ముఖ్యమంత్రి కేసీఅర్ తీసుకెళ్లారు అని అన్నారు. రాష్ట్ర ప్రగతిని చూసి ఇతర రాష్ట్రాలు మన పథకాలను అనుసరిస్తూ ఆయా రాష్ట్రాల్లో వివిధ పేర్లతో ప్రవేశపెట్టడం గర్వకారణం అన్నారు.

vijayam_daily vijayam_telugu vijayam_news విజయం

# నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలి

## – ఎస్సీ వర్గీకరణ, ఎస్టీ రిజర్వేషన్లు పైన త్వరితగతిన కేంద్రం నిర్ణయం తీసుకోవాలి
## – దేశ వ్యాప్తంగా ‘ గిరిజన బంధు ‘అమలు చేయాలి– బిఆర్ఎస్ లోక్ సభ పక్ష నేత నామ

**ఖమ్మంప్రతినిధి, డిసెంబర్ 21(విజయంన్యూస్):** నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని బిఆర్ఎస్ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజ్యాంగం (షెడ్యూల్ తెగలు) ఐదవ సవరణ బిల్లు, 2022 పైన బుధవారం లోక్ సభలో చర్చ సందర్భంగా నామ మాట్లాడుతూ దేశంలో ని ఎస్.సి, ఎస్.టి, బి.సిలందరూ కూడా నూతన పార్లమెంట్ కు అంబేద్కర్ పేరు పెట్టాలని కోరుతున్నారని తెలిపారు. తెలంగాణ సీఎం కెసిఆర్ ఇప్పటికే నూతన సెక్రటేరియట్ కి అంబేద్కర్ పేరు పెట్టారని గుర్తు చేశారు. షెడ్యూల్ ట్రైబల్ లో చాలా మంది రోజంతా పని చేసినా కూడా భోజనం దొరకక ఆకలితో అలమటిస్తూ మరణించటం బాధాకరమన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సం"లు అయినప్పటికీ నేటికీ కూడా అన్నం దొరకక అది కూడా షెడ్యూల్ తెగలు లో మరణిస్తున్నారు అంటే ఈ సభ పైన బాధ్యత వున్నదని అన్నారు. షెడ్యూల్ తెగలు వారికీ సహకారం అందించి వారి ఎదుగుదలకు తోడ్పాటు ఇవ్వటం తో పాటు వారి ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని, వారి పిల్లలకు మెరుగైన విద్యను అందించే విధంగా చర్యలు తీసుకోవటం తో పాటుగా వారికీ సేవ రంగంలో సౌలభ్యం కలిపించే విధంగా చర్యలు తీసుకోవలిసిన భాధ్యత సభ్యులందరి పైన వున్నది అన్నారు. ప్రస్తుతం దేశంలో పరిస్థితి ఏమిటి అంటే ఇంకా షెడ్యూల్ తెగలు లో ఇప్పటికి కూడా ఆకలి చావులు వున్నాయి. అంటే చాలా బాధాకరమైన విషయమని, గౌరవ సభ్యులు చాలా మంది ఈ విషయమై మాట్లాడారని, ఇది చాలా సీరియస్ గా ఆలోచించాల్సిన విషయం అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం ఎస్టీల అభివృద్ధి కోసం బిల్ – 2017 తీసుకురావటం జరిగిందని, ఆ బిల్లు లో ఎస్టీల అభివృద్ధి కోసం వారి పిల్లల చదువులు కోసం, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోసం అసెంబ్లీ లో బిల్ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది అని, అలాగే సీఎం కెసిఆర్ పలు మార్లు కేంద్రానికి లేఖలు రాయడంతో పాటు ఉభయసభల్లో ఈ విషయం గురించి మాట్లాడటంతో పాటు సంబంధిత కేంద్ర మంత్రికి విన్నవించటం జరిగిందని, కాని నేటి వరకు కేంద్ర ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. నిజంగా కేంద్రానికి చిత్తశుద్ధి వుంటే షెడ్యూల్ తెగలు బాధలు తొలిగించాలనే ఆలోచన ఉంటే షెడ్యూల్ తెగల రిజర్వేషన్ బిల్లు సత్వరమే ఆమోదం తెలిపి చట్టం చేయాలి అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఎస్.సి, ఎస్.టి లకు తోడ్పాటు అందించాలన్నారు. లేని యెడల తెలంగాణ రాష్ట్రంలో ఎస్.సి, ఎస్.టి లు వెనుక బడిన తరగతులు వారి కోసం కేంద్రం ఎటు వంటి ఆలోచనలు చేయడం లేదనే సందేశం మీరు ఇస్తున్నారని అనుకోవాల్సి వస్తుందని అన్నారు. అదే విధంగా షెడ్యూల్ కులాల్లో ఏ,బీ,సీ, డీ వర్గీకరణ గురించి 2014 లో అసెంబ్లీ లో తీర్మానం చేసి కేంద్రానికి పంపించడం జరిగిందని, కానీ ఇప్పటి వరకు ఎటు వంటి పురోగతి లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్క దళితుడికి దళిత బంధు క్రింద రూ.10 లక్షలు ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు. అలాగే కేంద్రం కూడా భారత దేశ వ్యాప్తంగా షెడ్యూల్ ట్రైబ్ వారి అందరికి




షెడ్యూల్ ట్రైబ్ బంధు ఇవ్వాలి అన్నారు. కేంద్రం తీసుకు వచ్చిన 1/70 చట్టం క్రింద భూములు విషయంలో వారు ఇబ్బందులు పడుతున్నారని, వ్యవసాయం చేసుకుంటున్న ట్రైబ్స్ కు రిజిస్ట్రేషన్ చేసే విధంగా చట్ట సవరణ తీసుకురావాలని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగానే కాకుండా భారత దేశ వ్యాప్తంగా ఈ భూముల్లో వ్యవసాయం చేసుకుంటున్న గిరిజనులకు వారి పేరు మీద భూములు రిజిస్ట్రేషన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీ నామ డిమాండ్ చేశారు.

# దళితబంధు యూనిట్లను సద్వినియోగం చేసుకోవాలి

## – లబ్దిదారులకు సూచించిన అడిషనల్ కలెక్టర్ స్నేహిలత




**ఖమ్మం, డిసెంబర్ 21:** దళితబంధు యూనిట్లను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్ దళితబంధు పథక లబ్దితో చేపట్టుచున్న యూనిట్ల నిర్వహణను ఖమ్మం పట్టణం, చింతకాని మండలం అనంతసాగర్ లలో పర్యటించి, క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక నయాబజార్ సర్కిల్ వద్ద మొబైల్ టిఫిన్ సెంటర్, ఎఫ్సిఐ గోడౌన్ వద్ద డీజిల్ సర్వీస్, బస్ డిపో రోడ్ లో కిరాణా షాపు, స్తంభాని నగర్ వద్ద సూపర్ మార్కెట్, శ్రీ శ్రీ సర్కిల్ వద్ద సానిటరీ ప్యాడ్ తయారీ యూనిట్, ముస్తఫా నగర్ వద్ద రెడీమేడ్ బట్టల షాప్, శ్రీరాం హిల్స్ వద్ద డాబా హొటల్, ముస్తఫా నగర్ వద్ద టైలరింగ్ షాప్, బోనకల్ క్రాస్ రోడ్ వద్ద కిరాణా షాప్, చింతకాని అనంతసాగర్ గ్రామంలో డెయిరీ, కిరాణా షాపు యూనిట్ల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, దళితబంధు పథకంతో నెలకొల్పిన యూనిట్లను లాభదాయకంగా నిర్వహించుకుంటూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని లబ్ధిదారులకు సూచించారు. లబ్ధిదారులతో యూనిట్ల అభివృద్ధి గురించి, లాభాల గురించి అడిగి తెలుసుకున్నారు. యూనిట్ల మంజూరుకు ముందు ఏం చేసేవారు, అప్పుడు ఆర్థిక స్థితి ఎలా ఉంది, ప్రస్తుతం ఎలా ఉంది అడిగి తెలుసుకున్నారు. యూనిట్ల నిర్వహణ స్వయంగా చేసుకోవాలని, అప్పుడే లాభదాయకంగా ఉంటుందని అన్నారు. దళిత బంధు యూనిట్లను మరింత అభివృద్ధి చేసుకోవడంతో పాటు మరికొందరికి ఉపాధి కల్పించేలా ఎదగాలన్నారు. ఈ యూనిట్ల పరిశీలన కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఇడి ఇ. శ్రీనివాసరావు, చింతకాని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ల అందజేత



**అశ్వాపురం, డిసెంబర్ 21,(విజయం న్యూస్)** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కేసిఆర్ న్యూట్రిషన్ కిట్లను జడ్పిటిసి సూది రెడ్డి సులక్షణ, ఎంపీపీ ముత్తినేని సుజాత పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలలో రక్తహీనత లోపించడం వలన కాన్పుల సమయంలో అనేక ఇబ్బందులు పడుతున్నారని అనారోగ్య సమస్యలను గుర్తించిన ముఖ్యమంత్రి కేసీఆర్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు ఈ కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. మహిళా సంక్షేమానికి ప్రభుత్వం ముందడుగు వేస్తున్నది, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు జరుగుతే కెసిఆర్ కిట్ ను అందజేయడం జరుగుతుంది అన్నారు. వీటితోపాటు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ పథకాన్ని నేడు ప్రారంభించడం జరిగింది అని అన్నారు. కెసిఆర్ న్యూట్రేషన్ కిట్టులో కిలో న్యూట్రిషన్ మిక్స్ పౌడర్, కిలో ఖర్జూర, ఐరన్ సిరప్ మూడు బాటిల్స్ ,500 గ్రాముల నెయ్యి, ఆల్బెండా జోల్ టాబ్లెట్ ,కప్పు, ప్లాస్టిక్ బకెట్ వీటిని ప్రతి ఒక్కరు వినియోగించుకుని ఆరోగ్యంగా ఉండాలన్నారు. కాన్పుల సమయంలో రక్తహీనతతో గర్భిణులు మృత్యువాత పడుతున్న ఘటనలు చోటు చేసుకుంటున్నాయి, దీంతో మాత శిశు ప్రాణాల మీదికి వస్తున్నాయి, దీన్ని గుర్తించిన సీఎం కేసీఆర్ పౌష్టిక ఆహారం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారని, ఇందులో భాగంగా తొలి విడతలో రాష్ట్రవ్యాప్తంగా రక్తహీనత ఉన్న జిల్లాలలో న్యూట్రిషన్ కిట్లను అందజేయడం జరిగింది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగానికి కోట్లాది రూపాయలు నిధులు కేటాయించి ప్రజల ఆరోగ్య పరిరక్షణకు పెద్దపీట వేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పులు జరిగి మగ శిశువు జన్మిస్తే రూ.12 వేలు, ఆడ శిశువు పుడితే 13 వేలు విలువైన కేసీఆర్ కిట్లు అందిస్తున్నామని అన్నారు. గర్భిణీగా పేరు నమోదైనప్పటినుంచి ఆశా కార్యకర్తలు ఏఎన్ఎం తో తరచు వైద్య పరీక్షలతో పాటు అంగన్వాడీల ద్వారా సంపూర్ణ పౌష్టికాహారంలో భాగంగా భోజనం గుడ్లు పాలు అందిస్తున్నామని అన్నారు. తాజాగా అమలవుతున్న కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ పథకం గర్భిణీలకు ఎంతో లబ్ధి చేకూరుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం అశ్వాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ బానోత్ శారద, ఎంపీటీసీ కందుల దుర్గాభవాని, డాక్టర్ మణికంఠ రెడ్డి, ఏఎన్ఎంలు జగదాంబ, కాంతమ్మ, సులోచన, ఝాన్సీ, ఆశాలు పాల్గొన్నారు.

# పోషణ కిట్లు పంపిణీ



**నూగురు వెంకటాపురం, డిసెంబర్ 21(విజయ న్యూస్):-** తెలంగాణ ఆర్థిక, ఆరోగ్య వైద్య, కుటుంబ సంక్షేమ మంత్రి తానేరు హరీష్ రావు ఆదేశాల మేరకు వెంకటాపురం పల్లె దవఖానా వద్ద కేసీఆర్ పోషణ కిట్లను, ఏఎన్ఎం లకు చీరలను బుధవారం పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమాన్ని వైద్యాధికారి ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, అధికారులు చేతులు మీదుగా 34 మంది గర్భిణీలకు, 18 మంది ఏఎన్ఎం లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక జిల్లా పరిషత్ సభ్యురాలు పాయం రమణ, ఎంపీటీసీ సీతదేవి, స్థానిక తహశీల్దార్ అంటి నాగరాజు, మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంప రాంబాబు, అచ్చ నాగేశ్వరరావు, వైద్య సిబ్బంది రాఘువులు, తదితరులు పాల్గొన్నారు.

# తహశీల్దార్ కార్యాలయం ముందర ధర్నా.




**అశ్వాపురం, డిసెంబర్ 21,(విజయం న్యూస్)**

ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు బుధవారం సిపిఐ కార్యాలయం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు కార్యకర్తలు జెండాలు చేతబూని నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ కార్యలయం ఏదుట ధర్నా నిర్వ హించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి అనంతనేని సురేష్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం పెట్రోల్, డీజల్, గ్యాస్ ధరలు పెంచారని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యలు పరిష్కరించరించకుండా ఏక్కడ సమస్యలు అక్కడే నెలకొని వున్నాయని వారు ఆరోపించారు.ప్రభుత్వం రైతు బంధు కౌలు రైతులకు ఇవ్వాలని, పట్టా భూమిలకు రైతు బంధు ఇస్తున్నారని , భూమి ఉన్న రైతు లాభ పడుతున్నారని, కౌలు రైతులు నష్టపోతున్నారని ప్రభుత్వం ఆలోచన చేసి కౌలు రైతులకు రైతు బీమా ఇవ్వాలని డిమాండ్ చేసారు. అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని, స్వంత స్థలం ఉన్న వారికి ఇల్లు నిర్మాణానికి 6 లక్షలు రూపాయలు ఇవ్వాలని, వృధాప్య, వితంతువులు, వికలాంగుల పెన్షన్లు ఇవ్వాలని,వికలాంగులుకు 6 వేల రూపాయలు పెన్షన్లు ఇవ్వాలని, ఇటీవల ప్రభుత్వం సర్వే చేసిన విధంగా పోడు సాగుదారులకు పట్టాలివ్వాలని, దళిత బంధు పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇవ్వాలని,గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేసారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ కి అందజేశారు ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శులు మేలపుర సురేందర్ రెడ్డి, రాయపూడి రాజేష్, ఎడెల్లి కమలాకర్, టెలిఫోన్ శ్రీనివాస్, ఈనపెల్లి పవన్ సాయి, దండి నాగేష్ అక్కెనపల్లి నాగేంద్రబాబు, తోట వెంకట నరసయ్య, రెడ్డిబోయిన వెంకన్న, బేతం ప్రభాకర్, పోడియం నాగేశ్వరరావు, ఊకె వెంకటేశ్వర్లు, ఆమెర్ధ సర్పంచ్ బండ్ల సీతమ్మ, మహిళా సమైక్య కార్యకర్తలు తెల్ల వెంకటరమణ, తేజావత్ జయమ్మ, జయంతి తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలు ఆరోగ్య వంతంగా ఉండడానికే కెసిఆర్ న్యూట్రిషన్ కిట్స్ లక్ష్యం.....

## జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి



**తాడ్వాయి డిసెంబర్ 21 (విజయం న్యూస్):-** మాజితా శిశువు మరణాలు తగ్గించడం కోసమే కేసీఆర్ న్యూట్రిషన్ కిట్స ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ములుగు జిల్లా జడ్పీ వైస్ చైర్ పర్సన్ బడె నాగజ్యోతి అన్నారు. బుధవారం తాడ్వాయి మండల కేంద్రము లో వైద్య ఆరోగ్య కేంద్రంలో న్యూట్రిషన్ కిట్సు పంపిణీ సందర్భంగా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ కోరం క్రాంతి కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శుద్ధమైన సురక్షితమైన తాగునీటితో 70 శాతం రోగాలు దూరం అవుతున్నాయని ఆరోగ్యపరంగా బలోపేతమైనప్పుడే సమాజాభివృద్ధికి దోహదపడుతుందన్నారు.సిఎం కెసిఆర్ ,కెసిఆర్ కిట్టు, కెసిఆర్ న్యూట్రిషన్ కిట్టు ద్వారా దేశానికి ఒక సందేశాన్ని ఇచ్చారని కొనియాడారు. రేపటి తరం గొప్పగా చెప్పుకోవడం కోసం ఇలాంటి సంక్షేమ పథకాలు ఉపయోగపడతాయని ఆమె అన్నారు. న్యూట్రిషన్ కిట్సు వలన బాలింతలకు గర్భిణీలకు ఏడు రకాల పోషక పదార్థాలతో కూడిన న్యూట్రిషన్ కిట్స అందజేయడం జరిగిందన్నారు. గత పాలకులకు వైద్య రంగాన్ని పూర్తిగా విస్మసించారని కనీస సౌకర్యాలు లేక మెరుగైన వైద్యానికి వెళ్లాలంటే దూరమై ప్రాణాలు పోయిన సంఘటనలు ఉన్నాయని ఆమె గుర్తు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో బాలింతలు డెలివరీ అయ్యే విధంగా అన్ని రకాల ఏర్పాట్లు ప్రభుత్వం ఆసుపత్రిలో ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె అన్నారు. వైద్యరంగం బలోపేతం చేయడమే లక్ష్యంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు అహర్నిశల కృషి చేస్తున్నారని అలాగే ఏఎన్ఎం లకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంఎచ్వో కోరం క్రాంతి కుమార్ , వైద్యాధికారి నవ్య, ఫార్మసిస్టులు ఏఎన్ఎంలు గర్భిణీ స్త్రీలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు సభకు తెలుగు తమ్ముళ్ల ర్యాలీ



**ఏన్కూర్, డిసెంబర్ 21 (విజయం న్యూస్)**

ఖమ్మంలో బుధవారం జరిగిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బహిరంగ సభకు ఏన్కూర్ మండలంలోని వివిధ గ్రామాల నుంచి తెలుగు తమ్ముళ్లు ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. తిమ్మారావుపేట, నాచారం, ఏన్కూరు, తూతక్క లింగన్నపేట, తదితర గ్రామాల నుంచి తెలుగు తమ్ముళ్లు వెళ్లారు. ఈ సందర్భంగా ఏన్కూరు ప్రధాన సెంటర్లోని స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ద్విచక్ర వాహనాలు, కారు, ఆటోలు తదితర వాహనాల్లో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వరలక్ష్మి , కొనకంచి రామకృష్ణ, మాజీ జెడ్పిటిసి కోపేల శ్యామల, వేముల రమేష్, కోపేల రామారావు, రాధాకృష్ణ, జనార్ధన్, మురళి, రామచంద్రయ్య, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు చేరాలి




**ఏన్కూరు, డిసెంబర్ 21 (విజయం న్యూస్)**

ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు చేరాలని గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పడిగా ఎర్రయ్య కోరారు. బుధవారం ఏన్కూర్ లో జరిగిన గ్రామీణ పేదల సంఘం సమావేశం ఆయన మాట్లాడుతూ.... సంగం చేస్తున్న ఉద్యమాలు, ఇళ్ల స్థలాలు, భూ పోరాటాలు, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు తదితర ప్రభుత్వ పథకాలు పేదలకు చేరాలన్నారు. భూస్వామ్య విధానాన్ని ఎదుర్కొంటూ పేద ప్రజలను ఐక్యపరుచుకుంటూ వ్యవసాయ విప్లవాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ఈ సమావేశంలో యు సి సి ఆర్ ఐ ఎంఎల్ పార్టీ సీనియర్ నాయకులు దండ లింగయ్య, పోలే బోయిన ముత్తయ్య, షేక్ సోంద్ మియా, కల్తీ రామచంద్రయ్య, నవోదయ కళాకారులు పాల్గొన్నారు.

# ఏన్కూర్‌లో మదన్ లాల్ క్యాంపు కార్యాలయం



**ఏన్కూరు, డిసెంబర్ 21 (విజయం న్యూస్)**

మండల కేంద్రమైన ఏన్కూర్ లో బుధవారం మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ క్యాంపు కార్యాలయాన్ని ఏన్కూరు జడ్పిటిసి సభ్యురాలు బాదావత్ బుజ్జి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. ఈ కార్యక్రమంలో దిశ జిల్లా కమిటీ సభ్యులు బాదావత్ బాలాజీ, వై మోహన్ రావు, వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, సరోజిని, కే వెంకటేశ్వరరావు, ప్రసాద్, వెంకయ్య, జలాల్ ఖాన్, వెంకటేశ్వర్లు, శంకర్, రైలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో అవకతవకలపై ప్రభుత్వంవెంటనే విచారణ జరపాలి

## -మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య డిమాండ్ చేశారు.

## - పూర్తిస్థాయిలో విచారణ జరిపి రైతులకు తగిన న్యాయం చేయాలి.



**అశ్వాపురం, డిసెంబర్ 21,(విజయం న్యూస్)**

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ప్రాథమిక సహకార సంఘాల ఆధ్వర్యంలో నడుస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆరు కాలం పండించిన రైతులను దగా చేస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూకాల లో తేడాలతో రైతులను మోసం ఉన్నారని, ఓటీపీ ద్వారా ధాన్యం కొనుగోలు చేయడం సరికాదని తెలిపారు . కల్లాలలో పది రోజులు నుంచి ఆరబోసిన ధాన్యాన్ని కూడా తేమ పేరుతో కొనుగోలు చేయడం లేదని, దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల నుంచి ధాన్యాన్ని ఏటువంటి షరతుల్లేకుండా కొనుగోలు చేయాలని, లేని పక్షంలో రైతుల పక్షాన పోరాటం చేయడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గం సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, తూము పెద్ద రాఘవులు, ఎస్.సి, బి.సి.సెల్ అధ్యక్షులు మచ్చ నరసింహారావు, బచ్చు వెంకటరమణ, తోట సత్యనారయణ తదితరులు పాల్గొన్నారు.

# దశదినకర్మలకు హాజరైన తోటి ఉద్యోగులు

**అశ్వాపురం, డిసెంబర్ 21 (విజయం న్యూస్)**

మండలంలోని మొండికుంట గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం చనిపోయిన మిషన్ భగీరథ సూపర్వైజర్ బలవంతపు సుదీర్ దశదినకర్మలకు మిషన్ భగీరథ తోటి ఉద్యోగులు హాజరై చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించి నివాళులర్పించి కొంత నగదు సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి,సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, జలే రామకృష్ణ రెడ్డి, కృష్ణమాచారి, కటకం వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.




# బిటి రోడ్ పనులను ప్రారంభించిన ఎంపీపీ దొడ్డ




**తల్లాడ డిసెంబర్ 22 విజయం న్యూస్:**

మండల పరిధిలో అన్నారుగూడెం నుండి గోపాలపేట బీటీ రోడ్డు మరమ్మత్తుల కొరకు సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య సహకారంతో సుమారు 50 లక్షల రూపాయలు వ్యయంతో రెండు కిలోమీటర్ల దూరం పనులు జరిపించుటకు మంజూరు కాగా ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు బీటీ రోడ్డు మరమ్మత్తు పనులను బుధవారం ఉదయం గోపాలపేట గ్రామంలో ప్రారంభించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ ఎమ్మెల్యే వెంకట వీరయ్య మండలాన్ని అభివృద్ధి పరచడంలో ఎంతో కృత నిశ్చయంతో పనిచేస్తున్నారని మండలంలో అన్ని గ్రామాల్లో దాదాపుగా రోడ్లు తదితర పనులు వేగవంతం చేయాలని ఆయన అధికారులకు సూచించారని కావున ప్రతి ఒక్కరూ ఎమ్మెల్యే కార్యసాధనలో పాలుపంచుకొని మండల పురోగతిని మరింత పెంపొందించి అన్ని గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా మార్చుకోవాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నల్లమోతు మోహన రావు,పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ అశోక్,తెరాస మండల నాయకులు కొమ్మినేని శ్రీనివాసరావు,నున్న చిన్న తిరుమలరావు,దసరదయ్య, సుబ్రహ్మణ్య శర్మ పంచాయితీ కార్యదర్శి పవన్ కుమార్,అంతోని తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళీ జన్మదినోత్సవ వేడుకలు



ఖమ్మం : మనసున్న మారాజు మనసు మమత ఆత్మీయతల కలగలుపు మురళి అన్న జన్మదినోత్సవం సందర్భంగా 24 డివిజన్లో ఆయన బర్త్డే వేడుకలు అంబరాన్నంటాయి... టిఆర్ఎస్ శ్రేణులు, కమర్తపు మురళి అభిమానులు బాణాసంచా కాల్చి, కేకులు కట్ చేసి, చిన్నారులకు ప్రజలకు స్వీట్లు పంపిని చేశారు. మహా అన్నదానం కార్యక్రమం జరిగింది . ఈ సందర్భంగా అభిమానులు మాట్లాడుతూ డివిజన్లో ప్రతి చిన్న కార్యకర్త వద్ద నుంచి మొదలుకొని అందరిని కలుపుకొని వెళ్లే మనసున్న మహారాజు మాఅన్న కమర్తపు మురళీ అని, ఆయన మరెన్నో జన్మదినోత్సవాలు జరుపుకుంటూ.. ఉన్నత పదవులను అలంకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కూరపాటి ప్రదీప్, మైనార్టీ సెల్ నగర కోశాధికారి తాజుద్దీన్, డివిజన్ అధ్యక్షులు అబ్దుల్ రెహ్మాన్, పట్టణ మైనార్టీ సెల్ కోశాధికారి శంషుద్దీన్, గోలి రామారావు, శేషగిరి బాబు, సురేష్ బాబు , శ్రీకాళ శ్రీనివాస్, భీమిలిపల్లి ఉపేందర్ రావు, అసలం, గోజే వీరన్న , ఇలియాస్, నాగలక్ష్మి , రామలక్ష్మి , రాధక్క , కవిత , జవాన్ కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు .

# పార్టీ పూర్వ వైభవం ఖాయం

## : సమితి సింగారం సర్పంచ్ బచ్చల భారతి

## చంద్రబాబు సభకు తరలిన సమితి సింగారం టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు



**మణుగూరు:** మణుగూరు మండల సమితి సింగారం గ్రామ పంచాయతీ పరిధిలోని సర్పంచ్ బచ్చుల భారతీ ఆధ్వర్యంలో ఖమ్మంలో నిర్వహించతల పట్టిన చంద్రబాబు భారీ బహ రంగసభకు తరలి వెళ్లారు, తెలంగాణ లో పార్టీ పూర్వ వైభవం దిశ గా అడుగులు పడతున్న సందర్భంగా పార్టీ శ్రేణులలో, ప్రజలలో నూతన ఉత్తేజంతో స్వచ్ఛందంగా తరలి వస్తున్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కూచిపూడి బాబు, సీనియర్ నాయకులు పసునూరి క్రిష్ణ, చవా రామారావు, మహిళ సీనియర్ నేతలు పసునూరి సీత, విజయ లక్ష్మి, చావ శ్రీదేవి, రామ, సరిత పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు తరలి వెళ్ళా

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు....



**తాడ్వాయి:** తాడ్వాయి మండలం , కాల్వపల్లి గ్రామానికి చెందిన సిద్ధబోయిన అనసూయ ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించగా కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క ఆదేశాల మేరకు వారి దశ దిన కర్మకు హాజరై వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. అనంతరం వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 5000 రూపాయలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని బరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ యాశదపు మల్లయ్య , గ్రామ కమిటీ అధ్యక్షులు సిద్దబోయిన శ్రీనివాస్ , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.